


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




సంపుటి :9 సంచిక : 224 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 19-01-2023 గురువారం పేజీలు :4 వెల : రూ.3/-










# మరింత బలోపేతంగా రైతులకు మేలు : సీఎం జగన్

**అమరావతి :** వ్యవసాయశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సేకరణపై సీఎంకు వివరాలందించారు.

సీఎం జగన్‌కు అధికారులు అందించిన వివరాలు.. 2014-19 మధ్య ఆహార ధాన్యాల సగటు ఉత్పత్తి 153.95 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండింది. 2019-20 నుంచి 2022-23 ఖరీఫ్ వరకూ సగటు ఆహారధాన్యాల ఉత్పత్తి 166.09 లక్షల మెట్రిక్ టన్నులు. రబీకి సంబంధించి ఇ-క్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభిస్తామని వెల్లడించిన అధికారులు. మార్చి మొదటి వారంలో తుది జాబితా వెల్లడిస్తామని వెల్లడి. దీంతో..

రబీలో కూడా రైతులకు విత్తనాల పరంగాగాని, ఎరువుల పరంగాగాని ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సీఎం ఆదేశాల ప్రకారం ఆర్బీకేల స్థాయిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, కిసాన్ డ్రోన్లు, రైతులకు 50శాతం సబ్సిడీతో వ్యక్తిగత వ్యవసాయ పరికరాల పంపిణీపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలిపిన అధికారులు. ఈ ఏడాది మార్చి, మే-జూన్ నెలల్లో ఈ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపిన అధికారులు.

రెండు వేల డ్రోన్లను పంపిణీ చేసేదిశగా కార్యాచరణ చేశామన్న అధికారులు.. తొలివిడతగా రైతులకు 500 పంపిణీ చేస్తామని తెలిపారు. గత డిసెంబరు నుంచే డ్రోన్ల వినియోగంపై శిక్షణ ప్రారంభించామని తెలిపిన అధికారులు.. శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు ఇస్తున్నామన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్శిటీ ద్వారా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించగా.. ఈ శిక్షణ కార్యక్రమాలను మరింత ఉధృతం చేయాలని సీఎం జగన్ సూచించారు. అలాగే.. ఉత్తరాంధ్రలో కూడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌పై సమీక్ష**

గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు.. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌పై కార్యాచరణ, శాయిల్ టెస్టింగ్ ప్రతి ఏటా కూడా ఏప్రిల్ మాసంలో జరిగేలా చూసుకోవాలని సీఎం జగన్..



అధికారులకు సూచించారు. టెస్టు అయిన తర్వాత సర్టిఫికెట్లను రైతులకు ఇవ్వాలని, ఫలితాలు ఆధారంగా ఎలాంటి పంటలు వేయాలన్నదానిపై రైతులకు మార్గనిర్దేశం చేయాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. తద్వారా ఆ పంటకు అవసరమైన పోషకాలను సూచించాలన్నారు. దీనికి అధికారులు స్పందిస్తూ.. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేస్తున్న ల్యాబుల్లో వీటి పరీక్షలు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భవిష్యత్తులో ప్రతి ఆర్బీకేలో కూడా శాయిల్ టెస్ట్ పరికరాలు ఉంచాలి. దీనికి సంబంధించి శిక్షణ కార్యక్రమాలను కూడా రూపొందించుకోవాలి. ప్రతి గ్రామంలో శాయిల్ టెస్టింగ్ తర్వాత మ్యాపింగ్ జరగాలి. దీనివల్ల ఎరువులు, రసాయనాల వినియోగం అవసరాలమేరకే జరుగుతుంది. రైతులకు పెట్టబడులు ఆదా అవడంతో పాటు, కాలుష్యం కూడా తగ్గుతుందని సీఎం జగన్ అధికారులు తెలిపారు.

అలాగే.. మాండస్ తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు సిద్ధం కావాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఆదేశాల మేరకు సబ్సిడీపై వెంటనే విత్తనాలు అందించామని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను ప్రకటించిన నేపథ్యంలో చిరుధాన్యాల వినియోగంపై కార్యాచరణ రూపొందించామని అధికారులు వెల్లడించారు.

# కోర్టు ధిక్కరణ కేసులో ఐఏఎస్, ఐఆర్ఎస్‌కు సాయంత్రం వరకు కోర్టులో నిలబడాలని హైకోర్టు ఆదేశం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో కోర్టు ధిక్కరణకు పాల్పడిన ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు జైలు శిక్ష విధించింది. సర్వీసు అంశాలకు సంబంధించిన కేసులో.. ఇచ్చిన తీర్పును అమలు చేయలేదని ఐఏఎస్ బుడితి రాజశేఖర్, ఐఆర్ఎస్ రామకృష్ణకు నెల రోజుల జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ హైకోర్టు మొదట తీర్పు ఇచ్చింది. వీరిద్దరినీ వెంటనే




అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. అయితే సదరు అధికారులు ఇద్దరు హైకోర్టుకు వచ్చి క్షమాపణ చెప్పడంతో తీర్పును ధర్మాసనం సవరించింది. సాయంత్రం వరకు కోర్టులోనే నిలబడాలని ఆదేశించింది.

గతంలో రాజశేఖర్.. పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు ముఖ్య కార్యదర్శిగా పనిచేయగా.. ఇంటర్ బోర్డు కమిషనర్‌గా రామకృష్ణ పనిచేశారు. ప్రస్తుతం రామకృష్ణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఐజీగా ఉన్నారు.

# 3 రాష్ట్రాల్లో ఎన్నికలకు మోగిన నగారా.. ఎన్నికల తేదీలివే..

**ఢిల్లీ :** కొత్త ఏడాదిలో ఎన్నికల సందడి మొదలైంది. ఈ మార్చితో గడువు ముగియనున్న మూడు ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. త్రిపురలో ఫిబ్రవరి 16న పోలింగ్ జరగనుండగా.. మేఘాలయ, నాగాలాండ్‌లలో ఫిబ్రవరి 27న ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కమిషనర్ రాజీవ్ కుమార్




వెల్లడించారు. మార్చి 2న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. నాగాలాండ్ అసెంబ్లీ గడువు మార్చి 12తో పూర్తి కానుండగా.. మేఘాలయలో మార్చి 15, త్రిపురలో మార్చి 22తో శాసనసభలకు గడువు ముగియనుంది.

మూడు రాష్ట్రాల్లో 60 అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున మొత్తంగా 180స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 9125 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 80శాతానికి పైగా పోలింగ్ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోనేనని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. 70శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవలే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ నేతృత్వంలోని ఈసీ బృందం ఈ మూడు రాష్ట్రాల్లో పర్యటించి ఎన్నికలపై రాజకీయ పార్టీలు, స్థానిక యంత్రాంగం, పోలీసు సిబ్బంది అభిప్రాయాలు తీసుకుంది. ప్రస్తుతం ఈ మూడు రాష్ట్రాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భాజపా అధికారంలో ఉంది. త్రిపురలో మాణిక్ సాహా నేతృత్వంలోని భాజపా సర్కారు ఉండగా.. మేఘాలయ, నాగాలాండ్‌లో కాషాయ పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో భాగంగా ఉంది.

ఈ ఏడాది మొత్తం 9 రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ తర్వాత కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల శాసనసభల పదవీకాలాలు ఈ ఏడాదిలోనే ముగియనున్నాయి.

# నాలుగేళ్లలో రూ.5వేల కోట్లు.. భాజపా అందుకొన్న ఎలక్టోరల్ బాండ్ల విరాళాలు

**ఢిల్లీ :** ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో భారతీయ జనతాపార్టీకి భారీగా విరాళాలు అందాయి. 2018-2022 మధ్య ఆ పార్టీకి వివిధ కంపెనీల నుంచి దాదాపు రూ.5,270 కోట్లు అందినట్లు ఎన్నికల కమిషన్ డేటా చెబుతోంది. ఈ కాల వ్యవధిలో మొత్తం రూ.9,208 కోట్లు విలువైన ఎలక్టోరల్ బాండ్లు అమ్ముడుపోయాయి. వాటిలో 57శాతం భాజపా ఖాతాలో పడటం విశేషం. ఇక ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి రూ.964 కోట్లు విలువైన బాండ్లు లభించాయి. ఇవి అమ్ముడుపోయిన బాండ్లలో 10శాతానికి సమానం. పశ్చిమ బెంగాల్‌కు చెందిన




టీఎంసీకి రూ.767 కోట్లు విలువైన బాండ్స్ అందాయి.

ఇక సంవత్సరాల వారీగా చూస్తే 2020 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.2,555 కోట్లు లభించాయి. 2018లో రూ.210 కోట్లు, 2021లో రూ.22.38 కోట్లు, 2019లో రూ.1,450 కోట్లు, 2022లో రూ.1,033 కోట్లు లభించాయి. ఎలక్టోరల్ బాండ్లు పార్టీలకు గుప్త విరాళాలను అనుమతిస్తాయి. ఇవి అధికార దుర్వినియోగం, అవినీతిని ప్రోత్సహిస్తాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు మనీలాండరింగ్‌కు ఇది అవకాశం కల్పిస్తోందనే విమర్శలూ ఉన్నాయి. రాజకీయ పార్టీలకు సంపన్నులు అందించే విరాళాల్లో పారదర్శకత లోపించేందుకు ఇవి కారణం అవుతున్నాయి. ఇప్పటికే ఈ విధానంపై సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నిటిని కలిపి ఈ నెల చివర్లో అత్యున్నత న్యాయస్థానం విచారించనుంది.

# సంక్రాంతి లక్కీ డ్రా ..మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు

**సత్తెనపల్లి:** సంక్రాంతి లక్కీ డ్రా వ్యవహారంలో ఏపీ మంత్రి అంబటి రాంబాబుపై సత్తెనపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కోర్టు ఆదేశాల మేరకు ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ నిషేధ చట్టం కింద



అంబటిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మంత్రి అంబటి నేతృత్వంలో సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో సత్తెనపల్లిలో వైకాపా నేతలు టికెట్లు అమ్ముతున్నారని జనసేన నేతలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో గుంటూరు కోర్టులో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయమై విచారణ జరిపిన కోర్టు.. మంత్రి అంబటిపై తక్షణమే కేసు నమోదు చేసి విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు.

# జీవో 1పై స్టేను సవాల్ చేస్తూ సుప్రీంకు ఏపీ సర్కార్.. నేడు విచారణ

**ఢిల్లీ :** రహదారులపై బహిరంగ సభలు, సమావేశాల నిర్వహణకు అనుమతులు లేవంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబరు 1 తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవోను సస్పెండ్ చేస్తూ ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



పిటిషన్ పై అత్యవసర విచారణ చేపట్టాలని ఏపీ ప్రభుత్వం తరఫున న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. అభ్యర్థనపై స్పందించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. గురువారం విచారణ చేపట్టనున్నన్లు తెలిపింది.

# దేశం... ధనవంతుల భోజ్యం?

బలవంతుడిదే రాజ్యం అని లోకోక్తి. కానీ, ఇప్పుడు ధనవంతుడిదే రాజ్యం. ఈ సమకాలీన సామాజిక పరిస్థితి కళ్ళ ముందు కనిపిస్తున్నదే అయినా, తాజాగా లెక్కలతో సహా వెల్లడైంది. ప్రభుత్వేతర సంస్థ 'ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్' తన తాజా ప్రపంచ సంపద నివేదికలో ససాక్ష్యంగా కుండబద్దలు కొట్టింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సు తొలి రోజు సోమవారం ఆక్స్‌ఫామ్ విడుదల చేసిన ఈ నివేదికలోని అంశాలు ఉలిక్కిపడేలా చేస్తున్నాయి.

కరోనా కాలం నుంచి ప్రపంచమంతటా ఆర్థిక అంతరాలు బాగా పెరిగాయన్న వాదన అక్షరాలా నిజ మని రుజువు చేస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమై, నిరుద్యోగం పెరిగిన వేళ ప్రపంచంలోనూ, భారత్‌లోనూ సంపద అంతా కొద్దిమంది చేతుల్లోనే పోగుపడుతుండడం ఆందోళనకరం.

2020 నుంచి కొత్తగా సమకూరిన 42 లక్షల డాలర్లలో మూడింట రెండు వంతుల సంపద ప్రపంచంలోని ఒకే ఒక్క శాతం అపర కుబేరుల గుప్పెట్లో ఉంది. మిగతా ప్రపంచ జనాభా సంపాదించిన సొమ్ముకు ఇది దాదాపు రెట్టింపు అనే నిజం విస్మయపరుస్తుంది. మన దేశానికొస్తే అగ్రశ్రేణి ఒక్క శాతం మహా సంపన్నుల చేతిలోనే 2012 నుంచి 2021 మధ్య జరిగిన సంపద సృష్టిలో 40 శాతానికి పైగా చేరింది.

ఇక, దేశ జనాభాలో అడుగున ఉన్నవారిలో సగం మంది వాటా మొత్తం 3 శాతమే. కరోనా వేళ ధనికులు మరింత ధనవంతులయ్యారు. కరోనాకు ముందు భారత్‌లో 102 మంది బిలి యనీర్లుంటే, ఇప్పుడు వారి సంఖ్య 166కు పెరిగింది. కరోనా నుంచి గత నవంబర్‌కు దేశంలో శత కోటీశ్వరుల సంపద 121 శాతం పెరిగింది. మరోమాటలో నిమిషానికి 2.5 కోట్ల వంతున, రోజుకు రూ. 3,068 కోట్లు వారి జేబులో చేరింది. కనివిని ఎరుగని ఈ తేడాలు కళ్ళు తిరిగేలా చేస్తున్నాయి.

అలాగే, సంపన్నుల కన్నా, పేద, మధ్యతరగతి వారిపైనే అధిక పన్ను భారం పడుతోందన్న మాట ఆగి, ఆలోచించాల్సిన విషయం. భారత్‌లో జీఎస్టీ ద్వారా వస్తున్న ఆదాయంలో 64 శాతం జనాభాలోని దిగువ సగం మంది నించి ప్రభుత్వం పిండుతున్నదే.

అగ్రస్థానంలోని 10 శాతం ధనికుల ద్వారా వస్తున్నది 4 శాతమే అన్న మాట గమనార్హం. ఇవన్నీ సముద్రంలో నీటిబొట్లు. భారతదేశం శరవేగంతో కేవలం సంపన్నుల రాజ్యంగా రూపాంతరం చెందుతోందన్న అంచనా మరింత గుబులు రేపుతోంది. ధనికుల దేవిడీగా మారిన వ్యవస్థలో దళితులు, ఆదివాసీలు, ముస్లిమ్‌లు, మహిళలు, అసంఘటిత కార్మికుల లాంటి అణగారిన వర్గాల బాధలకు అంతమెక్కడ?

అర్ధాకలితో అలమటిస్తున్నవారికీ, మధ్యతరగతికీ మెతుకు విదల్చడానికి సందేహిస్తున్న పాలకులు జేబు నిండిన జనానికి మాత్రం గత బడ్జెట్‌లోనూ కార్పొరేట్ పన్నుల్లో తగ్గింపు, పన్ను మినహాయింపులు, ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వడం విడ్డూరం. ధనికులకు పన్ను రాయితీలిస్తే, వారి సంపద క్రమంగా దిగువవారికి అందుతుందనేది ఓ భావన. అది వట్టి భ్రమ అని ఆక్స్‌ఫామ్ తేల్చేసింది.

కొద్దిరోజుల్లో కొత్త బడ్జెట్ రానున్న వేళ పెరుగుతున్న ఆర్థిక అంతరాన్ని చక్కదిద్దడానికి సంపద పన్ను విధించాలంటోంది. పేద, గొప్ప తేడాలు ఇప్పుడు ఎంతగా పెరిగాయంటే, భారత్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలి 10 మంది కుబేరులపై 5 శాతం పన్ను వేసినా చాలు. దాంతో దేశంలో పిల్లలందరినీ మళ్ళీ బడి బాట పట్టించవచ్చు.

దేశంలోకెల్లా మహా సంపన్నుడైన గౌతమ్ అదానీ సంపద నిరుడు 2022లో 46 శాతం మేర పెరిగింది. దేశంలోని అగ్రశ్రేణి 100 మంది అపర కుబేరుల సమష్టి సంపద ఏకంగా 66 వేల కోట్ల డాలర్లకు చేరింది. అదానీ ఒక్కరికే 2017 –2021 మధ్య చేకూరిన లబ్ధిపై 20 శాతం పన్ను వేస్తే, రూ. 1.79 లక్షల కోట్లు వస్తుంది. దాంతో దేశంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లలో 50 లక్షల పైమందికి ఏడాదంతా ఉపాధినివ్వవచ్చని ఆక్స్‌ఫామ్ ఉవాచ.

ఈ అంచనాలు తార్కికంగా బాగున్నా, ఆచరణాత్మకత, గత అనుభవాలను కూడా గమనించాలి. సంపద పన్ను సంగతే తీసుకుంటే, మనదేశంలో 1957లోనే దాన్ని ప్రవేశపెట్టారు. కానీ, భారీ ఎగవేతలతో లాభం లేకపోయింది. అసమానతలూ తగ్గలేదు. చివరకు, సంపద పన్ను వసూళ్ళతో పోలిస్తే, వాటి వసూలుకు అవుతున్న ఖర్చు ఎక్కువుందంటూ 2016%--%17 బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ దాన్ని ఎత్తేశారు. అందుకే, మళ్ళీ సంపద పన్ను విధింపు ఆలోచనపై సమగ్రంగా కసరత్తు అవసరం.

పన్నుల వ్యవస్థలో మార్పులు తేవాలి. కాకుంటే, భారత్ లాంటి దేశంలో మధ్యతరగతిని పక్కనపెడితే, మహా సంపన్నులపై ఏ పన్ను వేసినా, అడ్డదోవలో దాన్ని తప్పించుకొనే పనిలో ఉంటారనేది కాదనలేని వాస్తవం. కాబట్టి, భారీ పన్నుల ప్రతిపాదన కన్నా దేశ సామాజిక %--% ఆర్థిక విధానంలో వారిని భాగం చేయడం లాంటి ఆలోచనలు చేయాలి. విద్య, వైద్యం, ప్రాథమిక వసతి సౌకర్యాల కల్పనల్లో ఈ కుబేరుల సంపదను పెట్టేలా చూడాలి.

దారిద్ర్య నిర్మూలనకు కార్పొరేట్ అనుకూలత కన్నా సామాన్య ప్రజానుకూల విధానాలే శరణ్యం. స్త్రీ, పురుష వేతన వ్యత్యాసాన్నీ నివారించాలి. కార్పొరేట్ భారతావనిలో సీఈఓలు ఓ సగటు మధ్యశ్రేణి ఉద్యోగితో పోలిస్తే 241 రెట్ల (కరోనాకు ముందు ఇది 191 రెట్లు) ఎక్కువ జీతం సంపాదిస్తున్న వేళ... సత్వరం ఇలాంటి పలు దిద్దుబాటు చర్యలు అవసరం.

గత 15 ఏళ్ళలో 41 కోట్లమందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని లెక్కలు చెప్పి, సంబరపడితే చాలదు. ఇప్పటికీ అధికశాతం పేదసాదలైన ఈ దేశంలో ఆర్థిక అంతరాలు సామాజిక సంక్షోభానికి దారి తీయక ముందే పాలకులు విధానపరమైన మార్పులు చేయడమే మార్గం.

# ఎన్టీఆర్ భారతరత్న ప్రకటించాలి - బొల్లా వెంకన్న

**(వి న్యూస్ బంటుమిల్లి):** స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి బంటుమిల్లి మండలం, పెద్దతుమ్మిడి గ్రామం లో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమైఖ్య ప్రధాన కార్యదర్శి రాష్ట్ర టీడీపీ నాయకులు బొల్లా వెంకన్న, జండ జెండా ఎగరావేసి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఎన్టీఆర్ శత జయంతి కానుక గా ఎన్టీఆర్ కు భారత రత్న ప్రకటించాలి, కేంద్రప్రభుత్వని కి బొల్లా వేంకన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ అధ్యక్షులు బొల్లా



శ్రీనివాసరావు, తాలారి సుబ్బారావు, మాజీ ఎంపీపీ పాలడుగు వేంకటేశ్వరరావు ఆగస్త్య మామిడి, రవి మామిడి, పెనుమాల పైడేశ్వరావు, సి హెచ్ శ్రీనివాసరావు, మాయరి రామకృష్ణ, దాసరి రవికుమార్, బళ్ల రమేష్, మాయర చిన్న మతయ్య, యార్లగడ్డ ప్రసాద్, వల్లూరి నాగేశ్వరరావు, బొల్లా రంగారావు, దాసరి నాగేంద్రరావు, గొల్లంకి పైదేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. తర్వాత మిఠాయి లు, రొట్టె లు పంపిణీ చేశారు.

# బాలకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రామారావుకు నివాళులు

**(వి న్యూస్ మచిలీపట్నం):** బాలకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లో ఉన్న రామారావు విగ్రహానికి 27వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గొర్రెపాటి గోపీచంద్ , సాతులూరు నాంచారయ్య , ఉయ్యూరు యుగంధర్ బోడి గణపతి, మాకర్ల సత్యనారాయణ, మెట్టు సూరి , బాలకృష్ణ సేవా సమితి వారు అక్బర్ ఆలీ , పాల్గొన్నారు.



# భద్రాద్రి రామాలయ ధర్మకర్తలి మండలి ప్రమాణ స్వీకారం

**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం మెయిన్ రోడ్డు రస్తుంబాద లో ఉన్న భద్రాద్రి రామాలయం పాలకమండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్, పాలకమండ సభ్యులచే మచిలీపట్నం డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీ కాగ్గా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా అనుమకొండ శ్రీధర్, ధర్మకర్తల మండలి సభ్యులుగా వేప రామస్వామి,అశ్వధాటి పూర్ణచంద్రరావు, తాడివాక పద్మ, అలగల శెట్టి విజయ,కేతన బేబీ సరోజినీ,సోడాబత్తుల లలిత, దిట్టకవి బాల శేష కృష్ణమా చార్యులు (అర్చకులు) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహణ అధికారి గోవాడ వెంకట కృష్ణారావు, వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు



# ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ ఎన్టీఆర్... - టిడిపి నేత కొట్టే వెంకట్రావు

**(వి న్యూస్ మచిలీపట్నం):** స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా టిడిపి నేత కొట్టే వెంకటరావు బుధవారం పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్టాండ్ సెంటర్లోని స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి, స్వర్గీ ఎన్టీఆర్ తెలుగువారికి చేసిన సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు 292 చిత్రాలలో నటించి అందులో 15 చిత్రాలు తమిళం, 3 చిత్రాలు హిందీ, 184 సాంఘిక చిత్రాలు, 43 పౌరాణిక చిత్రాలు, 55 జానపద చిత్రాలు, 11 చారిత్రిక చిత్రాలలో నటించిన స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రాలన్నీ దాదాపు బాక్స్ ఆఫీస్ హిట్ అయినవేనని అన్నారు. నందమూరి తారక రామారావు అనే పేరు ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు, కృష్ణుడిగా, రాముడిగా, విష్ణువు గా, దుర్యోధనుడిగా, రావణుడిగా పాత్ర ఏదైనా ఆ పాత్రతో ప్రేక్షకులను మెప్పించడమే కాకుండా తెలుగు ప్రజలలో చైతన్యం నింపారు అన్నారు. వెండి తెరకు వేల్పుగా ఎదిగిన గొప్ప యుగ పురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. తెలుగు ప్రజలలో రాజకీయ, సామాజిక చైతన్యం నింపి తెలుగు భాష ఖ్యాతిని, తెలుగు జాతి పౌరుషాన్ని దేశానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రం కోసం సంస్కృతి, భాష వ్యాప్తి కోసం అంకితం అవుతానని ప్రతిన చేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే 199 సీట్లు గెలుచుకుని తన 61 వ ఏట 1983, మార్చి 9వ తేదీన తొలి కాంగ్రెస్ తర మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన దీశాలి అన్నారు. రాష్ట్రంలో కిలో రెండు రూపాయల బియ్యం, బలహీన వర్గాల వారికి గృహాల నిర్మాణం, రెవెన్యూ మండలాల ఏర్పాటు, రైతాంగం కోసం సబ్సిడీపై విద్యుత్తు, విత్తనాలు సరఫరా, తెలుగు గంగ పథకం, మహిళలకు ఆస్తి హక్కు, మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు, ట్యాంక్ బండపై తెలుగు పెద్దల విగ్రహాల ఏర్పాటు, హుస్సేన్ సాగర్ జిబ్రాల్టర్ పై బుద్ధ విగ్రహం ఇలా పలు విశేష, వినూత్న కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల మనస్సులో సుస్థిర స్థానాన్ని స్వర్గీయ ఎన్టీఆర్ పొందారు అన్నారు. అలాంటి మహనీయుని జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయడం మనందరి కర్తవ్యం అని స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకోవడం తెలుగు ప్రజలందరి కర్తవ్యం అన్నారు.



# చిట్టిపాలెం గ్రామంలో రామారావుకు నివాళులు

**(వి న్యూస్ చిట్టి పాలెం):** ఆరిసేపల్లి పంచాయతీలో చిట్టి పాలెం గ్రామంలో ఉన్న అన్న నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మచిలీపట్నం పార్లమెంటు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ , పెరిక రాష్ట్ర సాధికార సభ్యులు రామదేని వేణు బాబు గ్రామ పార్టీ అధ్యక్షుడు అమ్మిరెడ్డి శివయ్య మండల బీసీ ప్రధాన కార్యదర్శి దిడ్డి రాజు మాజీ సర్పంచ్ చండిక పాండురంగారావు జిల్లా రజక సంఘం నాయకులు మల్లంపల్లి మణిందర్రావు నీటి సంఘాల మాజీ డైరెక్టర్ చండీక ఉపేంద్ర తెలుగుదేశం నాయకులు వేర్ వి.సూరిబాబు శ్రీకాకుళం నవీన్ బోట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ సంక్షేమ పాఠశాలల పనులను వెంటనే చేపట్టాలి

## - కలెక్టర్కు కాంగ్రెస్ మైనార్టీ నాయకుల వినతి డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

**(వి న్యూస్ రాయచోటి):** 2019 సంవత్సరం లో రాయచోటి పట్టణం లోని మాసాపేట గ్రామంలో పి, ఎమ్, జి ,వై, కే, పథకం క్రింద నిధులు సుమారు 36 కోట్లతో మంజూరైన మైనారిటీ సంక్షేమ పాఠశాల పనులను ప్రారంభించి కేవలం పిల్లర్ల వరకే పరిమిత మైందని అన్నమయ్య డిసిసి మైనార్టీ అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పిం చారు. 2017వ సంవత్సరంలో రాజంపేట రోడ్డు నందు సుమారు 5 కోట్లతో మైనారిటీ సంక్షేమం కొరకు మైనార్టీ బాలుర , మైనారిటీ బాలికల వసతి గృహాలను నిర్మించడం జరిగింది, అందులో ఐఐటి కాలేజీ కూడా మంజూరు చేయడం జరిగింది. కానీ పూర్తిస్థాయిలో బిల్డింగ్ పనులు పూర్తి అయిన కూడా ఇంతవరకు పాఠశాలలు మంజూరు కాకపోవడం మైనారిటీ పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది ఆయన వినతిపత్రములో పేర్కొన్నారు. తమరు ముస్లిం మైనారిటీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మైనార్టీ సంక్షేమం కొరకు ఆగి ఉన్న పనులను వెంటనే ప్రారంభించడానికి తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఒదీవేడు వద్ద మైనార్టీ సంక్షేమం కోసం మంజూరైన పాఠశాలలను వెంటనే ప్రారంభించటకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి, సిఫార్సు చేయాలని మైనార్టీల మొర వినిపించారు. ముస్లిం మైనార్టీల షాహిషాది మెహల్ ను గత ప్రభుత్వంలో నిర్మించడం జరిగింది, షాది మహల్ ప్రస్తుతం శిథిలా వ్యవస్థకు చేరింది. ప్రస్తుతం ఆ షాదిమహల్ నిరుపయోగంగా ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టి మోడరన్ షాదీ ఖానాగా మార్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెక్రటరీ యహియాబాష, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మన్సూర్ విక్టోరియస్, అజ్మతుల్లా ఖాదర్ బషా, రజాక్,జక్రియ భాష తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ రాజ్యానికి శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ దే - సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు

**(వి న్యూస్ గన్నవరం):** దేశంలోనే మొట్టమొదటి సారిగా పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతామూర్తి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణ రావు అన్నారు. కృష్ణాజిల్లా , గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న కీ!!శే నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు,గ్రామస్తులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సీనియర్ తెలుగుదేశం నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న అట్టడుగు వర్గాల కు 2రూ!! కే కిలో బియ్యం అదందించి అకిలి తీర్చిన అన్నాదాత ఎన్టీఆర్,నీడ లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి కట్టుకోవడానికి బట్టలు లేని నిర్భాగ్యులకు చీరలు, ధోవతులు అందించిన మానవతామూర్తి ఎన్టీఆర్ అన్నారు. రైతులకు 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్ అందించి దేశవ్యాప్తంగా అప్పట్లోనే 11 వేల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేయించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమ పాలన కు బాటలు వేసి, భారత రాజకీయాలు మలుపు తిప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. 1983లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీరామారావు అంతకు ముందు ఉన్న విద్యుత్ బిల్లుల వ్యవస్థను రద్దు చేసి హార్స్ పవర్ కి 50 రూపాయల పద్ధతి ప్రవేశపెట్టడం వల్ల గన్నవరం నియోజకవర్గం మెట్ట ప్రాంతంలో హితోదికంగా సబ్మెర్సిబుల్ గొట్టపు బావులు అభివృద్ధి చెంది వాటి కింద చెరుకు, వరి ,మిర్చి , ఆయిల్ ఫాం,పత్తి, మొక్కజొన్న కూరగాయ పంటలు పండించి ఆర్థిక స్వావలంబన సాధించారు అని అన్నారు. ఇదే విద్యుత్ విధానాన్ని గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుగారు కొనసాగించారు అని , ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులకు సాగిలపడి వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించే పాప కార్యానికి పూనుకుందని, ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే మెట్ట ప్రాంత రైతులు కుదేలవటం ఖాయమని ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో రైతులకు తెలియకుండా వ్యవసాయ పంపుసెట్లకు అర్ధరాత్రి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ,కృష్ణా జిల్లాలో రైతులు అందరూ సమైక్య మై ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రస్తుతం ఉన్న వ్యవసాయ విద్యుత్ విధానం కనసాగించటానికి సన్నద్ధం అవ్వాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పూసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాస రావు,మాజీ సర్పంచ్ మైనేని గోపాల్ రావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కసుకుర్తి అర్జునరావు,మొవ్వా వేణుగోపాల్,కొలుసు గంగాజలం,కనికేళ్ళి శేషగిరి రావు, కసుకుర్తి వెంకట నరసింహారావు,మొక్కపాటి సత్యనారాయణ, ఆళ్ళ రాజా, కాట్రు పాపారావు, కసుకుర్తి వేణు బాబు, తలారి ఏసుకృపావరం, ఆళ్ళ పాండురంగారావు,తుమ్మల వెంకటేశ్వరరావు, పుసులూరు పూర్ణ వెంకట ప్రసాద్, లావు సుబ్బారావు, లంకా రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# పల్లపాటి తనయుడు కిడ్నాప్ , హత్యాయత్నం

## -వాలిశెట్టి విమనీష్ తో పటు మరి కొందరు అరెస్ట్?



**(విన్యూస్ - మచిలీపట్నం ):** మచిలీపట్నం కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు వల్లపాటి సుబ్రహ్మణ్యం కుమారుడు పల్లపాటి అభినయ్ కిడ్నాప్ , హత్యాయత్నం జరగడం నగరంలో సంచలనం రేపింది. మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో గాంధీ బొమ్మ శివాలయం రోడ్ లో వెళుతుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఈడేపల్లి దగ్గరలోని ఒక గ్రూప్ హౌస్ ప్రాంగణంలో గల ఒక ప్రైవేటు గెస్ట్ హౌస్ కి తీసుకు వెళ్లి కత్తులు రాడ్లు కర్రలు మొదలైన మారణాయుధాలతో దాడి చేయగా గాయాలతో తప్పించుకున్న బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పలువురు నిందితులను అరెస్ట్ చేసారు. వీరిలో వాలిశెట్టి విమనీష్ అతని అనుచరులు ఉన్నారు. బుధవారం రాత్రి నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చనున్నారు. తొలుత ప్రభుత్వ ఆసుపత్రిలో జేరిన పల్లపాటి అభినయ్ ను మెరుగైన చికిత్స కోసం ఆంధ్ర ఆసుపత్రికి తరలించారు. ఇలా ఉండగా మచిలీపట్నం ఆంధ్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితున్ని బందరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మరకాని పరబ్రహ్మం, గొర్రెపాటి గోపీచంద్,వంకా వెంకటేశ్వరరావు తదితరులు పార్టీ నాయకులు బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఉద్యోగుల డిఏ పై ప్రభుత్వం మాట తప్పినట్లా?సంఘ నేతలు అబద్ధం చెప్పినట్లా?

## - ఉద్యోగ సంఘ జేఏసీ నేతల తీరు గర్హనీయం.
## - ఉద్యోగులను మభ్య పెట్టేలా ఉద్యోగ జేఏసీ నేతల ప్రకటనలు.
## - డిఏల చెల్లింపు ప్రకటన చేయాల్సింది ప్రభుత్వమా? ఉద్యోగ సంఘ నాయకులా?




**(వి న్యూస్ చల్లపల్లి):** రాష్ట్రంలో ఉద్యోగుల జేఏసీ పేరుతో ప్రముఖ ఉద్యోగ సంఘ నేతల వైఖరి లక్షలాదిమంది ఉద్యోగులు,పెన్షనర్ల ను మభ్య పెట్టేలా ఉందని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు విమర్శించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి లో విలేకరులతో సురేష్ బాబు మాట్లాడుతూ గతంలో పిఆర్సీ పై,ప్రస్తుతం డిఏ ల చెల్లింపులపై జెఏసి నేతల అత్యుత్సాహ పత్రికా ప్రకటనలు ఇందుకు ఉదాహరణలు అని అన్నారు. సంక్రాంతికి ఉద్యోగులకు, వెన్షనర్లకు పెండింగ్ లో ఉన్న డీఏలలో ఒక డిఏ చెల్లిస్తామని ముఖ్యమంత్రి తమతో చెప్పినట్లు మీడియా సమావేశంలో వెల్లడించడం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు పెన్షనర్లకు తీవ్ర ఆవేదనకు గురి చేశారని పేర్కొన్నారు. జేఏసీ నేతలు తమ ఆదిపత్య ధోరణి, ప్రభుత్వం దగ్గర మెప్పుకోసం అరాట పడుతున్నారు తప్ప ఉద్యోగుల ప్రయోజనాలు, ఆత్మగౌరవం కాపాడేలా వ్యవహరించకపోవడం బాధాకరమన్నారు అన్నారు.. జెఏసినేతల వైఖరి వల్ల ప్రభుత్వం పట్ల ,సంఘాల పట్ల ఉద్యోగులలో నానాటికి నమ్మకం సన్నగిల్లి పోయేలా ఉందని ఆక్షేపించారు. ఉద్యోగులకు డిఏలు ఇతర సౌకర్యాలు ప్రకటించాల్సింది ప్రభుత్వమే తప్ప ఉద్యోగ సంఘాలు కాదని నేతలు గ్రహించాలని హితవు పలికారు.. సంక్రాంతికి ఒక డిఏ చెల్లిస్తామంటూ ముఖ్యమంత్రి నేతలతో చెప్పి మాట తప్పారో, ముఖ్య మంత్రి చెప్పకపోయినా నేతలే మీడియా ముందుకు వచ్చి అబద్దాలు చెప్పారో స్పష్టం చేయాల్సింది బాధ్యత ప్రభుత్వంపై ,జేఏసీ నేతలు పై ఉందని తెలిపారు. జేఏసీ నేతలకు చేతనైతే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేసేలా ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో స్పష్టమైన ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. అంతేకానీ ఉద్యోగుల సమస్యలు తీర్చకపోగా వాళ్ల మనోభావాలు దెబ్బతీసేలా ప్రకటనలు చేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నేతలు చింతల శ్రీనివాసరావు మేడేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
సంప్రదించండి
9848667347

**శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము**
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి:
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

**ఆర్గానిక్ తేనె**
సెల్: 7981850205



**ఆర్గానిక్ తేనె**
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205
సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

**అద్దెకు ఇవ్వబడును**
జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు.
సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

**మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం**
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే
బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822



**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్)
సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205

**స్థలం అమ్మబడును.**
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి: 7997883575 9347576464

# డ్రాలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రైస్ కుక్కర్

**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీలో గుంటుపల్లి వీర భుజంగ రాయలు కార్యాలయంలో సురక్ష మిత్ర పథకం ద్వారా పొంగల్ పథకం డ్రా తీయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల సివిల్ సప్లై డీటీ శ్రీనివాస శర్మ హాజరయ్యారు. డ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి గెలుచుకున్న వారు వెంకటేశ్వరరెడ్డి దాచేపల్లి మండలం తంగెడ గ్రామం రైస్ కుక్కర్ ,రెండవ బహుమతి గెలుచుకున్నవారు. టి ధనమ్మ యాప్రాన్ బ్రాహ్మణపల్లి గ్రామం, పిడుగురాళ్ల మండలం, మూడో బహుమతి సిలిండర్ ట్రాలీ గెలుచుకున్నవారు. సామ్రాజ్యం కామేపల్లి గ్రామం, పిడుగురాళ్ల మండలం.





# బీసీల అభ్యున్నతికి ఐక్యంగా ఉద్యమిద్దాం

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు



**(వి న్యూస్ ఘంటసాల) :** బీసీల అభ్యున్నతికి ఐక్యంగా ఉద్యమిద్దామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. బుధవారం ఘంటసాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు అందరం కలసికట్టుగా పోరాడాలన్నారు. రాష్ట్రంలోని అనేక రాజకీయ పార్టీల్లో అనేక పదవులను బీసీ సంక్షేమ సంఘంలో పనిచేసిన వారు పొందారని, గౌరవప్రదమైన పదవుల్లో, ఉన్నతమైన సిద్ధాంతాలతో పని చేశారన్నారు. త్వరలో బీసీ సంక్షేమ సంఘాన్ని ఒక రాజకీయ పార్టీగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్యం వచ్చి 70 సంవత్సరాలవుతున్నా బీసీలు పల్లకీ మోసే వారిగానే ఉన్నారని, రేపటి తరం వారిని పల్లకిలో కూర్చోబెట్టేందుకు ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన కులాన్ని, బీసీ వర్గాన్ని గౌరవించుకోవాలని, శాసించే స్థాయిలోకి ఎదగాలన్నారు. మన ఓట్లతో గెలిచిన నాయకులను యాచించే స్థితిలో మనం ఉంటున్నామని, కనీసం కమ్యూనిటీ హాలు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు కోసం బ్రతిమాలుకోవటం దారుణమైన పరిస్థితి అన్నారు. రాజ్యాంగ బద్ధంగా వచ్చిన హక్కులను కాపాడుకోవటానికి ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దేశ సంపదను కూడా మనమే సృష్టిస్తున్నామని, చేనేత, గీత, మత్యకారులు ద్వారానే ఆదాయం లభిస్తుందని, కార్పొరేట్ శక్తులు మన పనిని లాక్కుంటున్నాయని, బీసీ వర్గీయులు దేశవ్యాప్తంగా అభ్యున్నతి చెందాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ జనాభా గురించి ఎవరిని అడిగినా సమాధానం చెప్పటం లేదని, కుల గణన చేయాలని కోరుతున్నప్పటికీ ఏ ప్రభుత్వాలు చేయకపోవటంతో ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నాలు చేయటం, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి దేశంలో బీసీ జనాభా గురించి తెలపాలని అడిగితే ఎవరు నోరు మెదపకపోవటం దారుణమన్నారు. మన ఓట్లతో గెలిచి ప్రజాప్రతినిధి అయిన తర్వాత బీసీల గురించి పట్టించుకోవటం లేదన్నారు. బీసీల సమస్యలను పక్కదోవ పట్టించే విధంగా బీసీ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ ను బొకాట్ చేస్తామని హెచ్చరిస్తే కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా బీసీ జనగణన చేస్తుందన్నారు. ప్రధాని మోడీ సైతం బీసీ వర్గీయుడినని చెబుతున్నా రెండు సార్లు ప్రధాని అయినా ఇంత వరకు బీసీలకు ఏం చేశారో చెప్పాలన్నారు. ఆర్ఎస్ఎస్ వారు చెప్పినది తూచా తప్పకుండా పనిచేస్తున్నారే తప్ప బీసీలకు న్యాయం చేయటం లేదన్నారు. ఈ దేశంలో మన హక్కులన్ని హరిస్తున్నారని, హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలన్నారు. కులగణన చేస్తే మనం సీట్లు అడుగుతామనే భయంతో ప్రభుత్వాలు కులగణన చేయకుండా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కాపులు కూడా బీసీ రిజర్వేషన్ అడగటం సబబు కాదని, చాలా కమిషన్లు కాపులను బీసీలోకి చేర్చే అవకాశం లేదని స్పష్టంగా చెప్పాయని గుర్తు చేశారు. ఓటు హక్కును రూ.1000 నుంచి 2 వేలకు అమ్ముకోకుండా సరైన నాయకులను ఎన్నుకోవటం ద్వారా బీసీలు సముచిత స్థానంలో ఉంటారన్నారు. జిల్లా అధ్యక్షులు అందే జగదీష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలు, అణచివేతకు గురవుతున్నారని, బీసీలు సైతం రాజ్యాధికారం పొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం ద్వారకా శ్రీను, నేతలు మురాల వాసుదేవ, అత్కూరి సీతారామరాజు, విట్టంశెట్టి దుర్గారావు, నందం వెంకట్రాది, ఉడతా చిత్తరంజన్ సాయి, జంజనం రామ్మోహనరావు, డొకిపర్తి సుబ్బారావు, విట్టంశెట్టి సుధాకర్, తుమ్మలచర్ల రాము, గుండు క్రీసు, మురుగుడు నాంచారయ్య, కొడాలి శ్రీకాంత్, కొణతం శ్రీనివాసరావు, ట్రైలర్ శ్రీను, గోలి వెంకటేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్

## - ఎన్టీఆర్ ఆశయాలను సాధించే దిశగా పనిచేస్తున్నా
## - ఒక్క అవకాశం ఇస్తే 2024 ఎన్నికల్లో సత్తా చూపిస్తా
## - తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయటమే లక్ష్యం
## - గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

**(వి న్యూస్ గుడివాడ) :** పేద, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ అని కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం గుడివాడ నియోజకవర్గంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం పార్టీని స్థాపించి తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలిరా! అంటూ ప్రజలందరినీ ఎన్టీఆర్ చైతన్యవంతం చేశారన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కాపాడారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే 97 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం ఎన్టీఆర్ అనేక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నేటికీ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటోందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఎన్టీఆర్ ఆశయాలను సాధించేదిగా పనిచేస్తున్నానని తెలిపారు. 2024 ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇస్తే గుడివాడలో గెలిచి తన సత్తా చూపుతానన్నారు. గుడివాడ ప్రజలందరి కష్టాలను తీరుస్తానన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో గుడివాడలో రాక్షస పాలనకు చరమగీతం పాడతానని చెప్పారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అందరి లెక్కలూ సరి చేస్తానని తెలిపారు. ఎన్టీఆర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయటమే తన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే రావి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు దింట్యాల రాంబాబు, వాసే మురళి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ముళ్ళపూడి రమేష్ చౌదరి, సన్యాసిరావు, జడ్పీ మాజీ వైస్ చైర్పర్సన్ శాయన పుష్పావతి, టీడీపీ మాజీ కౌన్సిలర్లు శొంఠి రామకృష్ణ, వసంతవాడ దుర్గారావు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, పొట్లూరి వెంకట కృష్ణారావు, మైనార్టీ నాయకులు షేక్ జబీన్, ముజాహిద్దీన్, జానీ, టిడిపి మహిళాధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి,బీ లక్ష్మి, కాపు నాయకులు పోలాసి ఉమామహేశ్వరరావు, పంద్రాజు సాంబశివరావు, దారపురెడ్డి శేష్ కుమార్, పట్టపు చిన్నా, వంగపండు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నీరు చెట్టు పెండింగ్ బిల్లులతో సన్నా, చిన్నకారు రైతులు ఇక్కట్లు

## - హైకోర్టు తీర్పును గౌరవించని జగన్ రెడ్డి సర్కారు
## - టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు



**(వి న్యూస్ మంగళగిరి):** బుధవారం ఉదయం మంగళగిరిలో ని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా దీనిపై ఆయన స్పందిస్తూ నీరు చెట్టు బిల్లులు అందక రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. నీరు చెట్టు నిధులు విడుదల కు గత నెలలో జూన్ లో జీవోలు మాత్రమే ఇచ్చి రైతుల ఖాతాలకు ఇప్పటివరకు పూర్తిగా నగదు జమ చేయకపోవడం చాలా దారుణం అన్నారు. నీరు చెట్టు బాధితులకు పూర్తిగా బిల్లు అందే వరకు కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే అవసరమైతే మరిన్ని ధిక్కార పిటీషన్లు వేసి పనులు చేసిన రైతులకు అండగా ఉండాలని నీరు చెట్టు ఫిర్యాదుల విభాగానికి సూచన చేశారు. ఈ సందర్భంగా నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ నీరు చెట్టు పెండింగ్ బిల్లులు చెల్లించాలని నేటి వరకు 6,210 మంది హైకోర్టును ఆశ్రయించగా ఆరువారాలలో నగదు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోవడంతో సుమారు 3000 మంది బాధిత రైతులు దిక్కార పిటిషన్లు వేశారని తెలిపారు. చివరగా రూ.గతనెల డిసెంబర్ లో 513 ధిక్కార పిటిషన్లకు సంబంధించి రూ. 94 కోట్లు విడుదల చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సి ఎఫ్ ఎం ఎస్ లో టోకెన్ పడిన రూ. 1277 కోట్ల పెండింగ్ బిల్లులకు సంబంధించి ఇప్పటి వరకు 8 జి.ఓ ల ద్వారా రూ.546 కోట్లు విడుదల చేసి కేవలం రూ.450 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలలో జమ చేశారని తెలిపారు. నీరు చెట్టు పనులు చేసిన సన్న చిన్నకారు రైతులు మూడేళ్లు పూర్తి కావడంతో ఆర్థికంగా చితికిపోయి వడ్డీలు కట్టలేక అప్పుల పాలై నానా ఇబ్బందులు పడుతున్నారని ఎప్పటికే పనుచేసిన రైతుల్లో కర్నూలు జిల్లాలో పాణ్యం లో ఒకరు ప్రకాశం జిల్లా గిద్దలూరు లో ఒకరు మనోవేదనతో మరణించారని విశాఖపట్నం జిల్లాలో మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గండి ముసలి నాయుడుకు గుండెపోటు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేసిన రైతులు కోట్ల డబ్బు ఉన్న బడా కాంట్రాక్టర్లు కాదని కేవలం గ్రామాల్లో అభివృద్ధి కోసం పనులు చేసిన అభివృద్ధి కాముకులని గుర్తించి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేమోల పేరుతో కక్ష పూరిత ధోరణి విడనాడి గతంలో నరేగా బిల్లులు చెల్లించిన విధముగా హైకోర్టు ఆదేశాల మేరకు మీరు చెట్టు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సామాజిక అసమానతల తొలగింపుకై "వి న్యూస్" కృషి అభినందనీయం :


## మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన...



**(విన్యూస్, కైకలూరు):** :స్థానిక మండల పరిధిలోని ఆటపాక గ్రామంలోని, మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన విజయలక్ష్మి నివాసం నందు, బుధవారం వి న్యూస్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ మాజీ జెడ్పిటిసి దంపతుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అసమానతల తొలగింపుకై వి న్యూస్ కృషి అభినందనీయమని ఉద్ఘాటించారు. సమాజ అభివృద్ధికి వార్తా పత్రికల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని, అటువంటి వార్తాపత్రికల నిర్వహణ భారాన్ని మోస్తూ, సమాజ హితానికి పాటుపడుతున్న వార్తాపత్రికల యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు, వారు తెలిపారు. సమాజ రుగ్మతలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్న వార్తాపత్రికల విలువ వెలకట్టలేనిదని, వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వి న్యూస్ పాత్రికేయులు, కైకలూరు నియోజకవర్గ ఏపీఎంపిఏ అధ్యక్షులు ఎన్. వి. ఆర్ పేరరాజు, బోడావుల శివాజీ, నున్న సాయి కుమార్, సురేష్ కుమార్, అట్లూరి వెంకటేశ్వరరావు, తలచుట్ల భాగ్యలక్ష్మి, వాసు, ప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి ప్రైవేట్ సంస్థ భాగస్వామ్యం అభినందనీయం

## - కలెక్టర్ ఢిల్లీ రావు



**(వి న్యూస్ విజయవాడ):** పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి కి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడుగా ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు.

ఏ కొండూరు మండలం కృష్ణారావు పాలెం గురుకుల పాఠశాల భోజన శాల అభివృద్ధి కి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీ (సిఎస్ఆర్)లో భాగంగా అపర్ణ ఎంటర్ప్రైజస్ లిమిటెడ్ సంస్థ అందించిన లక్ష రూపాయల విరాళ చెక్కు బుధవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావును సంస్థ ప్రతినిధులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరిగోడల నిర్మాణం, పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డ్ ఏర్పాటు, ఫ్యాన్లు, రక్షిత త్రాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణలు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో అమలు చేసేలా ఆసక్తి కనపరుస్తున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యలకు ప్రైవేటు సంస్థలు స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యం తోడైతే విద్య రంగం మరింత అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నార. భోజన శాల షెడ్డు నిర్మాణానికి సహకరించాలని అధికారులు అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ సంస్థ దృష్టికి తీసుకురాగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సుబులిటి ఫండ్ నుండి లక్ష రూపాయలు విరాళాన్ని అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ సంస్థ అందజేయడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సంస్థలు విద్యా రంగ అభివృద్ధికి సహకరించేందుకు దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు విజ్ఞప్తి చేశారు. విరాళ చెక్కు అందించిన వారిలో అపర్ణ ఎంటర్ ప్రైజస్ లిమిటెడ్ సంస్థ మేనేజర్ (లైజనింగ్) డి. శ్రీనివాస్, కంభంపాడు విటిరో టైల్స్, మైనా ఇన్చార్జి కె. విశ్వనాదం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ టి. ప్రసాదావు ఉన్నారు.

# విన్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన నందిగామ ఏసిపినాగేశ్వర రెడ్డి, నగరపంచాయతీకమిషనర్ జయరాం



**( వి న్యూస్ నందిగామ ):** నందిగామ డివిజన్ లోని ప్రతిఒక్క సమస్యపై వార్తా కథనాల రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే ఏకైక దినపత్రిక వి న్యూస్ 2023వ నూతన సంవత్సర క్యాలెండర్ ను నందిగామ ఏసిపినాగేశ్వర రెడ్డి, నందిగామ నగర పంచాయతీ కమిషనర్ జయరాం వారి వారి కార్యాలయాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి న్యూస్ దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీసి, అధికారులకు, నాయకులకు చేరవేయటంలో, నిజాలను నిర్భయంగా వెలికి తీయటంలో, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో వి న్యూస్ దినపత్రిక ముందుంటుందన్నారు. అంతేకాకుండా వి న్యూస్ దినపత్రిక వారు ప్రజాపక్షంగా, నిష్పక్షపాతంగా ప్రజా శ్రేయస్సు కోరుతూ, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కార్యాలయ సిబ్బంది, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏక వినియోగ ప్లాస్టిక్ తొలగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**(వి న్యూస్ మచిలీపట్నం):** తక్కువ వినియోగ యోగ్యత, అధిక పర్యావరణ ప్రతికూల స్వభావం కలిగిన ఏక వినియోగ ప్లాస్టిక్ ను క్రమక్రమంగా వినియోగం నుంచి తొలగించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ప్రకటించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టర్ చాంబర్లో జరిగిన కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో కలెక్టర్ పాల్గొని జిల్లా ప్రజలు కాలుష్యానికి గురికాకుండా తీసుకోవాల్సిన చర్యల పై కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ నెల 20వ తేదీన ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్, స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ సమీర్ శర్మ కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారని, ఆ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక ప్రిపరేటరీ మీటింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ ప్లాస్టిక్ 20వ శతాబ్దికి చెందిన ఎంతో ఉపయోగకరమైన ఆవిష్కరణ అయినప్పటికీ, సేకరించకుండా వదిలివేసే ప్లాస్టిక్ పర్యావరణానికి తీవ్రమైన ముప్పుగా మారిందని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 26వ తేదీ నుంచి ఫ్లెక్సీల ముద్రణ నిషేధం గూర్చి ప్రచారం ఏ మేరకు చేస్తున్నారని కాలుష్యం నియంత్రణ మండలి అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. జిల్లాలోని వివిధ పంచాయతీలలో ఇంటింటికి చెత్త సేకరణ అంశం మీద నోట్స్ సిద్ధం చేసుకుని సంబంధిత ఫోటోలు వీడియో క్లిప్పింగ్స్ తో సంసిద్ధులై ఉండాలని డిపిఓ నాగేశ్వర్ నాయక్ కు కలెక్టర్ ఆదేశించారు. వినియోగించకుండా వదిలివేసే ప్లాస్టిక్ భూగోళానికి, జలవనరులకు కలిగిస్తున్న ప్రతికూల ప్రభావాలను పరిగణనలోకి తీసుకుని ఏక వినియోగ ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సమర్థవంతమైన చర్యలు జిల్లావ్యాప్తంగా తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు కృష్ణా జిల్లాలో వాతావరణ కాలుష్యం జరగకుండా ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఈ ఈ టి. ప్రసాదరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ఉయ్యూరు, మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, పెడన మున్సిపల్ కమిషనర్ అంజయ్య, గుడివాడ పెనమలూరు, తాడిగడప మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# తొలి జన్మ అమ్మదైతే పునర్జన్మ హెల్మెట్

## - వాహన చోదకులు నిబంధనలను తప్పకపాటించేలా చర్యలు తీసుకోండి
## - మద్యం మత్తులో వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోండి
## - ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు తీసుకోండి.. జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు




**(వి న్యూస్ విజయవాడ):** వాహన చోదకులు తప్పనిసరిగా నిబంధలను పాటించేలా చర్యలు తీసుకోవాలని, మద్యం మత్తులో వాహనాలను నడిపితే లైసెన్సును రద్దు చేయాలని, జిల్లాలో తరచు జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఈనెల 18వ తేది నుండి 24వ తేది వరకు నిర్వహించనున్న 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి డిఆర్ఎస్సి చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధ్యక్షత వహించారు. ట్రాన్స్పోర్ట్, పోలీస్, మెడికల్ శాఖలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శిక్షణ పొందుతున్న డ్రైవర్లు పాల్గొన్న సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో దాదాపు 50 శాతం ద్విచక్ర వాహనాలే కారణమవుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిర్లక్ష్యంగా అతివేగంతో వాహనాలను నడిపి, ప్రమాదాలకు గురైన వారు వారి కుటుంబ సభ్యులతో పాటు తోటి ప్రయాణికులను కోలుకోలేని పరిస్థితులకు కారణమవుతున్నారన్నారు. ఇటువంటి వారి పట్ల నిర్దాక్షణ్యంగా వ్యవహరించాలన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే రహదారి భద్రత వారోత్సవాలలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. డిటిసి పురేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19వ తేదిన రవాణ శాఖ పోలీస్, మోటార్ ఇన్సూరెన్స్ కంపెనీల ఉ ద్యోగులు విద్యార్థులతో మోటార్ వెహికల్ అమెండెట్ యాక్ట్ పై అవగాహన కల్పించడంతో పాటు ఇన్సూరెన్స్ విధానంపై వర్క్ షాపు నిర్వహిస్తున్నామని, 20వ తేదిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు సేఫ్టీ స్కూల్ బస్ సేఫ్టీ అవగాహన కల్పించడంతో పాటు వాస్యరచన, చిత్రలేఖన పోటీలను, 21వ తేదిన మెడికల్ క్యాంప్ నిర్వహించి డ్రైవర్లకు కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 22వ తేదిన దిచక్ర వాహన ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తామన్నారు. 23వ తేదిన పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు సంయుక్తంగా ట్రాఫిక్ సింబల్స్ పై అవగాహన కల్పిస్తామన్నారు. 24వ తేదిన రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాలను నిర్వహించి రోడ్డు భద్రతలో ఉత్తమ సేవలందించిన పోలీస్, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందని డిటిసి పురేంద్ర తెలిపారు. తొలుత రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రచార వాహనాన్ని, వాల్ పోస్టర్లను, బ్యానర్లను కలెక్టర్ విడుదల చేసి రోడ్డు భద్రతలో పాలుపంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో డిసిపి శ్రీనివాస్, ఆర్అండ్ ఎస్ఇ జాన్మోషే, డియంహెచ్వో డా. యం సుహాసిని, ఎన్జివో బి. రామ్మోహన్రావు, సుదీక్షన్ ఫౌండేషన్ అధ్యక్షులు చిగురుపాటి విమల తదితరులు పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279